# తడి పొడి చెత్తపై అవగాహన.

-ఒక మార్పు అభివృద్ధికి మలుపు.



కోరుట్ల జూలై 09 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 ప్రణాళికలో భాగంగా బుధవారం కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ పట్టణ ప్రజలకి తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త హోమ్ కంపోస్టింగ్ 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడకం నిషేధం పై వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు పలు వార్డులలో జరిగిన పారిశుధ్య పనులను పరిశీలించారు అనంతరం మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ మీ ఇంటి నుండి వచ్చే చెత్తను తడి చెత్త పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందజేయాలని తడి చెత్తను కంపోస్ట్ సెంటర్ కు తరలించి ఎరువుగా తయారు చేయటం జరుగుతుందన్నారు పొడి చెత్తను డిఆర్సిసి సెంటర్ కు తరలించడం జరుగుతుందని తెలిపారు కావున పట్టణ ప్రజలు తమ ఇంటి నుండి వచ్చే చెత్తను తడి చెత్త పొడి హానికార చెత్తలుగా వేరు చేయుటకు ప్రజలందరూ సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ మెప్మా టిఎంసి శ్రీరామ్ గౌడ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# అదుపు తప్పి ఆర్ డి ఎస్ కెనాల్ లోకి ట్రాక్టర్



అలంపూర్ జూలై 09 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం పరిధిలో ఉప్పల గ్రామానికి చెందిన రాజారెడ్డి ట్రాక్టర్ తనపొలం పనుల కొరకు ఆర్డీఎస్ కెనాల్ మీద ఉప్పల క్యాంపు దగ్గర అదుపు తప్పి రూటవేటర్ తో ఆర్డీఎస్ కాలువలోకి వెళ్లిపోయింది. ఈ క్రమంలో డ్రైవర్ కుర్వ చిన్న తిమ్మప్ప పక్కకు దూకటంతో డ్రైవర్ ప్రాణాలతో బయట పడటంతో కుటుంబసభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

# 24 గంటల్లోనే నష్టపరిహారం అందజేత సిహెచ్ పూర్ణచందర్ బెల్లంపల్లి అటవీ క్షేత్రాధికారి

కాసిపేట జులై 9 (వుదయం విలేకరి) కాసిపేట మండలం లోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన రైతు బుద్దే రాజలింగు కి చెందిన లేగ దూడ ను ,ముత్యంపల్లి సెక్షన్ పరిధిలోని మల్కె పల్లి బీటు లో, మంగళవారం జరిగిన పెద్ద పులి దాడిలో చనిపోయిన సంఘటనలో అటవీశాఖ తక్షణమే స్పందించి 24 గంటల్లోనే బాధితుడికి 20,000 రూపాయల నష్టపరిహారాన్ని బుధవారం అటవీ క్షేత్రాధికారి కార్యాలయం బెల్లంపల్లి లో అటవీ క్షేత్ర అధికారి సిహెచ్ పూర్ణ చందర్ చేతుల మీదుగా అందజేశారు




.ఇలాంటి ఘటనలు జరిగిన వెంటనే బాధితులు అటవీశాఖ అధికారులకు తెలిపినచో సకాలంలో చర్యలు తీసుకుంటామని అలాగే రైతులు పంట పొలాల్లో అప్రమత్తంగా ఉండాలని,పశువుల కాపరులు అడవిలోకి వెళ్లరాదని, అటవీ జంతువులను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిది అని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముత్యంపల్లి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బి ప్రవీణ్ నాయక్ ,ఎఫ్ బి ఓ శ్రీధర్ పాల్గొన్నారు.

# సాయి రామా దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకలు.

-సాయినాథని దర్శించుకుని అఖండ కృపకు పాత్రులు కండి.

కోరుట్ల జూలై 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల శ్రీ సాయిరామ దేవాలయంలో తేదీ 10 7 2025 గురువారం శ్రీ వ్యాస (గురు) పౌర్ణమి ని పురస్కరించుకొని దేవాలయంలో ఉదయం ఐదు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సాయినాధునికి విశేష కార్యక్రమాలు నిర్వహించబడును శ్రీ సాయినాథని పల్లకి సేవా కార్యక్రమం ఉదయం 8 గంటల దేవాలయం నుండి బయలుదేరి పట్టణ ప్రధాన వీధుల గుండా శ్రీరామాలయం ప్రసాద్ సెలక్షన్ కూరగాయల మార్కెట్ గడి బురుజు జవహర్ రోడ్డు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం గాంధీ రోడ్ మార్కండేయ దేవాలయం కార్గిల్ చౌరస్తా మీదుగా కొత్త బస్టాండ్ నుండి తిరిగి దేవాలయమునకు చేరును కావున భక్తులు ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు జరిగే వివిధ ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొని శ్రీ సాయినాధుని దర్శించుకుని తీర్థప్రసాదాలు అన్నా ప్రసాద కార్యక్రమంలో పాల్గొని సద్గురు శ్రీ సాయినాథుని అఖండ కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము కావున ఇట్టి గురు పౌర్ణమి మహోత్సవంలో దేవాలయమునకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కావలసిన అన్ని ఏర్పాట్లు చేయడమైనదని దేవాదాయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులు దేవాదాయ కార్యనిర్వహణాధికారి కే కాంతరెడ్డి తెలిపారు

# అయిజలో కార్మిక సంఘాల భారీ ర్యాలీ



అలంపూర్ జులై 09 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం కేంద్రంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కార్మిక సంఘాలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు వి వి.నర్సింహ, బి ఆర్ ఎస్.పార్టీ సీనియర్ నాయకుడు నాగర్ దొడ్డి వెంకట రాముడు, అతికూర్ రహమాన్, మహమ్మద్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు బాగు కోసం పుడమి నాయకులను తయారు చేద్దాం

-జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్

నారాయణపేట టౌన్ జూలై 9(వుదయం ప్రతినిధి) స్కూల్ ఎర్త్ క్లబ్స్ - యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాం లో భాగంగా కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ జాజాపూర్ పాఠశాలలో ఔషధ వనాన్ని ఏర్పాటు చేశారు.డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రఫీ యుద్దీన్ మాట్లాడుతూ ఔషధ మొక్కల విలువలు ఉపయోగించే పద్ధతి గురించి విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరి ఇంట్లో ఔషధ మొక్కలు ఉండాలని వాటి విలువలు తెలుసుకోవాలని చెప్పారు. ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలని, నీటి విలువ గురించి తెలుపుతూ సి జి ఆర్ బృందం వివరించారు.అనంతరం పాఠశాలలో నిర్మించిన ఇంకుడు గుంత నిర్మాణాన్ని ఏ విధంగా నిర్మించాలనే పద్ధతిని విద్యార్థులకు వివరించారు. పాఠశాలకు తులసి అలోవెరా గోరింటాకు లెమన్ గ్రాస్



బ్లాక్ టర్మిక్ శంఖ పుష్ప అశ్వగంధం సరస్వతి కిడ్నీ టీ ప్లాంట్ నల్లేరు వివిధ మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుభారతి, విజయ, మధుసూదన్ రావు,ప్రతాప్,నిర్మల, శశిరేఖ, నర్సింలు ఉపాధ్యాయుల బృందం, సిజిఆర్ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మహిళల భద్రత కొరకే పోలీస్ షి టీమ్స్

-ఏలాంటి వేదింపులకు గురైన 8712670312 కాల్ చేయండి




అలంపూర్ జూలై 09 (వుదయం ప్రతినిధి) బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మానోపాడు నందు షీ టీం ఇంచార్జ్ ఎస్సై తేజస్విని, షీ టీం సభ్యులు ఎస్పీ శ్రీ టి.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు షి టీమ్ ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. విద్యార్థినీ లకు అసలు షీ టీం అంటే ఏంటో?గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, హారాసెమెంట్, మొబైలలో ఇంస్టాగ్రామ్ చాటింగ్ ద్వారా ట్రాప్పింగ్ లాంటి అంశం పై అవగాహనా కల్పించారు. స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670312 కు లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు. సమచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని తెలిపారు. అలాగే మహిళలు, బాలికలు సురక్షితంగా ఉండుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల హెడ్ మాస్టర్ శివ ప్రసాద్, షి టీమ్ సభ్యులు శేషన్న, దివ్యవాణి, హన్మంతు , అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ జూలై 09 (వుదయం ప్రతినిధి) జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గంలోని మానవపాడు మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన బోయ లక్ష్మీదేవమ్మ కి సీఎంఆర్ఎఫ్ ద్వారా 13,500/- రూపాయల చెక్కును ఎమ్మెల్యే విజయుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన స్టేట్ లెవెల్ గర్ల్స్ జూనియర్ ఫుట్ బాల్ పోటీలు.





రామకృష్ణాపూర్/జూలై 09 (వుదయం ప్రతినిధి) గర్ల్స్ జూనియర్ స్టేట్ లెవెల్ ఫుట్ బాల్ పోటీలు రామకృష్ణాపూర్ పట్టణం ఠాగూర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. నేటితరం విద్యార్థులు చదువుతో క్రీడల్లో రాణించాలని సూచించారు. అలాగే క్రీడలతో దేహ ధారుడ్యం పెంపొందుతుందని, అలాగే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలో క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ప్రత్యేక కోటా ఉంటుందని పేర్కొన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో పలు జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, జిల్లా ఫుట్ బాల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రఘునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, నాయకులు సాగర్ రెడ్డి, పనాస రాజు, పిఈటి లు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ మండల కమిటీ ఎన్నిక

జయశంకర్ భూపాలపల్లి జులై 09(వుదయం ప్రతినిధి) భారత కమ్యూనిస్టు పార్టీ భూపాలపల్లి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు బుధవారం జిల్లా కేద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సిపిఐ నాలుగో మహాసభ కార్యక్రమం నిర్వహించగా సీపీఐ మండల కార్యదర్శి కుడుదుల వెంకటేష్ సహాయ కార్యదర్శిలు తాళ్ల వైకుంఠం మహమ్మద్ కాజా కార్యవర్గ సభ్యులు జిల్లా పెళ్లి సతీష్ సూడిది రజిత బిలుగు రవి రాజా కౌన్సిల్ సభ్యులు అత్తిలి బాబు బోయ రాజయ్య ఫంగ ఇందిర బొట్ల రాజయ్య పుల్ల పవన్ కళ్యాణ్ భూమిక రాజయ్య లను 12 మందితో ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ ఎంపిక చేసిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ కి నూతనంగా నియమితులైన సభ్యులు తెలిపారు మండలంలో ఉండే కార్మిక కర్షక ప్రజా ఆందోళన ఉద్యమాలను నిర్మించి ప్రజా సమస్యల ద్వేయంగా పనిచేస్తామని అన్నారు భూపాలపల్లి మండలం లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి అధికారులకు మధ్య వారధిగా ఉండి ప్రజా ఆందోళన కార్యక్రమాలతో పాటు సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని నాయకులు అన్నారు.

# ర్యాగింగ్ నిరోధక చట్టంపై అవగాహన



లక్షెట్టిపేట, జులై 9 (వుదయం ప్రతినిధి): ర్యాగింగ్ నిరోధక చట్టంపై ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జూనియర్ సివిల్ జడ్జి కనుముల సాయి కిరణ్ విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ... విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే వారి ఉజ్వల భవిష్యత నాశనం అవుతుందన్నారు. తోటి విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమిరెడ్డి సత్తన్న,,జనరల్ సెక్రెటరీ ఎస్. ప్రదీపకుమార్ సీనియర్ న్యాయవాదులు కారుకూరి సురేందర్,న్యాయవాది పద్మ, కళాశాల ప్రిన్సిపాల్ మహాత్మ సంతోష్, కళాశాల అధ్యాపకులు మండల న్యాయసేవ సహాయ ఉద్యోగులు నీరజ ,యశోద పాల్గొన్నారు.

# అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ కి అతి ఉత్కృష్ట సేవా పథకం

జయశంకర్ భూపాలపల్లి జులై 09(వుదయం ప్రతినిధి) గత 34 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో ఉత్తమ సేవలందిస్తున్న భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ అంగోత్ నరేష్ కుమార్ కు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అందించే అతి ఉత్కృష్ట సేవా పతకానికి ఎంపికయ్యారు పోలీసు శాఖలో 1991లో ఎసై గా ఎ%శీ%పికయిన నరేష్ కుమార్ అంచలంచెలుగా ఎదిగారు. 2006లో సీఐగా పదోన్నతి పొందారు. 2017లో డీఎస్పీగా ప్రమోషన్ పొంది, మహబూబాబాద్, మామునూర్ ఏసీపీ గా విధులు నిర్వర్తించారు. 2023 లో అడిషనల్ ఎస్పీ గా పదోన్నతి పొంది, ఖమ్మం పోలీసు కమిషనరేట్ లో అడిషనల్. డీసీపీగా విధులు నిర్వర్తించారు, తాజాగా భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ గా విధులు నిర్వహిస్తున్నారు. సమర్థవంతమైన ఇన్వెస్టిగేషన్ తో నిందితులకు జీవిత ఖైదు పడే విధంగా కృషి చేయడంతో ప్రభుత్వం ఈ పథకానికి ఎంపిక చేసింది ఇంతకు



ముందు నరేష్ కుమార్ సేవా పథకం, కఠిన సేవా పథకంతో పాటు, ప్రెసిడెంట్ గ్యాల%శీ%టరీ మెడల్ ను అందుకున్నారు తాజాగా అతి ఉత్కృష్ట సేవా పథకానికి ఎంపికైన అదనపు ఎస్పీ ని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అభినందించారు.

# కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు.

-సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీజిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్.

-ఏ ఐ సి సి టి యు జిల్లా కార్యదర్శి కన్నూరి డానియల్ .



భూపాలపల్లి జులై 9,(వుదయం ప్రతినిధి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో వామపక్ష కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా సమ్మెలో ఆశా కార్యకర్తలుఆటో కార్మికులు హమాలి కార్మికులు పాల్గొని సంపూర్ణంగా సమ్మెకుమద్దతు తెలియజేయడం జరిగింది.సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని 12 గంటల పని దినాన్నితక్షణమే ఉపసంహరించుకోవాలని భవన నిర్మాణ కార్మికులకు ఆటో కార్మికులకు అమాలి కార్మికులకు అసంఘటితరంగా కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ స్కీం వర్కర్స్ ను రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని నూతన విద్యా విధానం రద్దుచేసి అందరికీ ఉచిత విద్యను అందించాలని 12 గంటల పని దినాన్ని తక్షణమే ఉపసంహరించుకొని పాత పద్ధతిలో ఎనిమిది గంటల పని దినాన్ని ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం 10 గంటల పనిదినాన్ని ప్రవేశపెట్టడం దుర్మార్గమైన చర్య అని ఈ డిమాండ్స్ పరిష్కారం అయ్యేవరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు కొనసాగుతాయని తెలియజేస్తా ఉన్నాము ఈ కార్యక్రమంలో ఐరెడ్డి తిరుమల కట్ల సునీత సుజాత శాంత సరిత రాజేశ్వరి మానస రాజయ్య కుమారస్వామి కన్నూరి రమేష్ రాజయ్య తిరుపతి రాజేందర్ దేవరాజు షాపు యజమాని మచ్చసారయ్య పాల్గొన్నారు .

# యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి.

-మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్




కుత్బుల్లాపూర్, జులై 9,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ అలీఫ్ సర్కిల్ వద్ద వినయ్ గణేష్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన “మధురై తాటి బెల్లం కాఫీ” షాప్ ను మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం మధురై తాటి బెల్లం కాఫీ యజమానులు ముఖ్య అతిధులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ యువత ఉద్యోగాన్వేషణలో కాలం వృధా చేయకుండా సొంత వ్యాపారాలు స్థాపించే విధంగా స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలని అన్నారు. నిర్వాహలకు అభినందనలు తెలిపారు.

# సార్వత్రిక సమ్మె కు టీడబ్ల్యూజేఎఫ్ సంఘీభావం!

-టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయసాగర్

వరంగల్, జులై 09(వుదయం జిల్లా ప్రతినిధి) : సార్వత్రిక సమ్మెకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. బుధవారం వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమైన వామ పక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన మహా ర్యాలీ లో టీడబ్ల్యూజే ఎఫ్ భారీ సంఖ్యలో హాజరయ్యారు.అనంతరం ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ వల్ల చట్టాలు రద్దు కాబోయే చట్టాల్లో బాగంగా 1955, 1958 చేసిన వర్కింగ్ జర్నలిస్టుల చట్టాలు రద్దు కాబోయే విషయంలో, ఆ ప్రమాదాన్ని ఎండ కట్టే భాగంగానే వామపక్షాలు పిలుపునిచ్చిన సార్వత్రిక సమ్మె కు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ వరంగల్ జిల్లా కమిటీ తక్షణ కార్యక్రమం తీసుకోవడం జరిగిందన్నారు.భవిష్యత్తు కార్మిక సంఘాల పోరాటాల్లో ఐక్యంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సిద్ధంగా ఉందన్నారు. నరేంద్ర మోడీ




చేపట్టిన నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని ఉద్యమంలో ఫెడరేషన్ ముందు భాగంలో ఉంటుందని,ఈ సమ్మెలో కార్మికులు మేధావులు కర్షకులు అధిక సంఖ్యలో హాజరయ్యా రని తెలిపారు. రాబోయే రోజుల్లో కార్మిక పోరాటా ల్లో అందరూ సంఘీభావం ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మచ్చిక వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా అధ్యక్షులు పొడేటి అశోక్, ఉపాధ్యక్షులు ఈర్ల సురేందర్, కోశాధికారి గాయపు రాజు రెడ్డి, చిలువేరు శ్రీకాంత్, గుర్రాల శ్రీనివాస్, సదిరం కుమార్, ఎండీ.అక్మల్ పాషా, మోడం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి.

**-భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి**

**-భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి**



కోరుట్ల జూలై 09 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా ఎన్నికల సంబరానికి సిద్ధంగా ఉండాలని గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న నిధుల గురించి అభివృద్ధి పనులపై ఇంటింటికి వెళ్లి వివరించాలన్నారు ముఖ్య విషయాలపై చర్చించి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా కరీంనగర్ పార్లమెంటు మొత్తంలో మోడీ కానుకగా సైకిలను పంపిణీ చేసే ప్రక్రియలో భాగంగా కథలాపూర్ మండలంలోని అన్ని స్కూళ్లలో ఉన్న పదవ తరగతి అమ్మాయిలకు అబ్బాయిలకు పక్కా ప్రణాళికలతో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి బిజెపి మండల మాజీ అధ్యక్షులు కంటే సత్యనారాయణ సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వరరావు ఎడమల వినోద్ రెడ్డి బద్రి సత్యం గాంధారి శ్రీనివాస్ బండ అంజయ్య నరెడ్ల రవి యాటక రాశి, ధర్మపురి జలంధర్ కథలాపూర్ మహేష్ అల్గొట్ ప్రమోద్ గట్ల అంజయ్య కాసోజి ప్రతాప్ గంగాధర్ నారాయణ రాజేష్ లింగం భూమయ్య తదితరులు పాల్గొన్నారు

# సర్వత్రిక సమ్మెలో సత్తా చాటిన సింగరేణి కార్మికులు

**-దేశవ్యాప్త సర్వత్రిక సమ్మెలో పాల్గొన్న సింగరేణి కార్మికులకు కృతజ్ఞతలు తెలిపిన జేఏసీ నాయకులు**

**-స్వచ్ఛందంగా ఒకరోజు సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపిన: వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక**



భద్రాద్రి కొత్తగూడెం జూలై 09 (వుదయం ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నందున నిరసనగా అన్ని యూనియన్ల అధినాయకత్వం సూచన మేరకు సింగరేణి వ్యాప్తంగా బుధవారం జరిగిన ఒక్కరోజు సమ్మె లో పాల్గొనీ విజయవంతం చేసిన కార్మికులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందని కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ అన్నారు, ఐ ఎన్ టి యు సి, ఏఐటీయూసీ, సిఐటియు, టీబీజీకేఎస్, ఐఎఫ్టియు యూనియన్లు పాల్గొని, అందరి సహాయ సహకారాలతో దేశ వ్యాప్తంగా ఒక రోజు సమ్మెను విజయవంతం చేయడానికి కృషి చేసిన అన్ని యూనియన్ల నాయకులకు, సెంట్రల్ నాయకులకు,బ్రాంచ్ నాయకులకు, ఫిట్ కార్యదర్శిలకు, ఆల్ మైన్స్, సేఫ్టీ,టెంపుల్, కమిటీ మెంబర్స్ లకు కార్యకర్తలకు, ఉద్యోగులకు, డిఎల్ఆర్ కార్మికులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమ్మె విజయవంతం అయిందంటే ముఖ్యంగా మైన్స్, ఓపెన్ కాస్ట్, మరియు డిపార్ట్మెంట్ల లో చేయు ఉద్యోగులందరూ స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొన్నారని, వారందరికీ పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగులందరిని పర్మినెంట్ చేయాలి.

**-సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహాన్ కి వినతి పత్రం అందజేసిన కాంట్రాక్ట్ ఉద్యోగులు.**



పరకాల జులై 9 (వుదయం ప్రతినిధి)కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మెలో పాల్గొనాలని మెడికల్ హెల్త్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులందరూ బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రేడియో గ్రాఫర్ రాచమల్ల కృష్ణ మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగస్తులందరినీ పర్మినెంట్ చేయాలని అవుట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు కనీస వేతనం 26000 తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వం ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుచేసి ప్రభుత్వమే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి జీతాలు చెల్లిస్తామని చెప్పి ఇప్పుడు ఆ హామీపై ప్రభుత్వం ఏమీ స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే ఔట్సోర్సింగ్ ఏజెన్సీలను తొలగించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నేరుగా ప్రభుత్వమే జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా 5 నెలలకు ఒకసారి జీతాలు పడుతున్నాయని పూట గడవటమే గండంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. 5 నెలలకు ఒక నెల జీతం మాత్రమే వేస్తూ మిగితా నెలల జీతం ఆపుతున్నారని కొన్ని ఆసుపత్రులలో పీఎఫ్ లు కూడా సరిగా వేయడం లేదన్నారు. కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బందికి ఇప్పటివరకు పిఎఫ్ నంబర్ లు కూడా ఇవ్వకుండా కాంట్రాక్టర్ ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో విష్ణుమూర్తి, సునంద, విజయలక్ష్మి, కరుణాకర్, రమేష్, నాగమణి, పద్మ, కవిత, సంధ్యారాణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# పాప పరిహారిని ఏకాదశి వ్రతం.

**-బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరశర్మ**



కోరుట్ల జూలై 09 (వుదయం ప్రతినిధి) ఈ జన్మతో పాటూ గత జన్మలో కూడా మనం చేసిన పాపాలకు పరిహారాన్ని అనుగ్రహించే శక్తివంతమైనది ఏకాదశి వ్రతమని శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో 'శ్రీ నారద మహా పురాణ సప్తాహం' 6వ రోజు బుధవారం వైభవంగా జరిగింది సమితి శాశ్వత సభ్యులు గుండేటి భృగుమహర్షి గొడ్డుబార్ల రాజగంగారం దంపతులు గురు వందనం చేశారు ప్రవచనంలో భాగంగా ఏకాదశి రోజున ఉపవాసం ఉండే వ్రత మహత్యం చాలా గొప్పదన్నారు రుక్మాంగద మహారాజు ఏకాదశి వ్రతాన్ని భంగం చేయుడానికి మోహిని అవతరించి ఎంత ప్రయత్నించినా ఆయన వ్రతం తప్పకుండా ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డాడని పేర్కొన్నారు నదులన్నింటిలో గంగ అత్యంత పవిత్రమైనదని గంగా స్నానం ఎంతో పుణ్యఫలమైనదని పేర్కొన్నారు గంగ వద్దకు వెళ్లి స్నానం చేయలేకపోయినా మనం ఇంట్లో స్నానం చేసే సమయంలో 3సార్లు 'గంగా' అని స్మరిస్తే చక్కటి ఫలితం ఉంటుందని డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు ఈకార్యక్రమంలో సమితి అధ్యక్షులు మంచాల జగన్ ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ పురాణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్ కన్వీనర్ మోటూరి రాజు నిర్వాహకులు మర్రి శంకరయ్య చౌదారపు శ్రీనివాస్ వొటారి చిన్న రాజన్న ఎనుగందుల శ్రీనివాస్ కట్టెకోల జనార్ధన్ వనపర్తి చంద్రమోహన్ చక్కరి వెంకటేశ్వర్ పడిగెల పవన్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవిని సన్మానించిన నూర్ భాషా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



కోరుట్ల జూలై 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పోలీస్ స్టేషన్ కి నూతనంగా వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి గతంలో మల్యాల స్టేషన్లో విధులు నిర్వహిస్తుండగా కోరుట్ల పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ రహీం భాషా ను ప్రమాదం నుండి రక్షించినందుకు కృతజ్ఞతగా నూర్ భాషా వెల్ఫేర్ అసోసియేషన్ తరపున బుధవారం అధ్యక్షులు డాక్టర్ అబ్దుల్లా సభ్యులు మాజీ కౌన్సిలర్ రహీం పాషా కోశాధికారి ఎండి అన్వర్ సహాయ కార్యదర్శి డాక్టర్ ఉస్మాన్ లు సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు

# బిల్డర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి

**-ఏకగ్రీవంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు**

**-మంత్రి పొంగులేటి ఆశీస్సులు, దయాకర్ రెడ్డి సహకరంతో పదవి వరించిందని రాజశేఖర్రెడ్డి వెల్లడి.**



జూలై 09 (వుదయం ప్రతినిధి) తిరుమలాయపాలెం మండలం.ఖమ్మం బిల్డర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి యూత్ (పీఎస్ఆర్ యూత్) నాయకుడు తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి (రాజా) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండురోజుల క్రితం జరిగిన కమిటీ సమావేశంలో నూతన అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ఉపాధ్యక్షులు, ఇతర కార్యవర్గ సభ్యుల ఎంపిక ప్రక్రియ జరిగింది. ఈ సందర్భంగా పొంగులేటి అనుచరుడు తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డిని ఉపాధ్యక్షుడిగా కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. తాను దైవంగా భావించే మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి (శీనన్న) ఆశీస్సులు, క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సహకరంతోనే ఈ పదవి తనను వరించినట్లు రాజశేఖర్ రెడ్డి ఆనందం తో తెలిపారు. సహకరించిన కమిటీ సభ్యులకు ధన్యవాదలు తెలిపారు.

# కార్యనిర్వాహణాధికారి పై దాడి అమానుషం.



కోరుట్ల జూలై 09 (వుదయం ప్రతినిధి) భద్రాచలం శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానం భూములు అన్యాక్రాంతం విషయంలో చర్యల కొరకే వెళ్లిన కార్యనిర్వాహణాధికారిపై జరిగిన దాడిని ఖండిస్తూ బుధవారం కోరుట్ల పట్టణ శ్రీ సాయిరామ దేవాలయంలో అర్చకులు సిబ్బంది కార్యనిర్వాహణాధికారి కే కాంతారెడ్డి నిరసన తెలియజేశారు

# కేంద్ర ప్రభుత్వంకు వ్యతిరేకంగా ర్యాలీ




జన్నారం, జూలై 9(వుదయం విలేకరి) కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను విడనాడాలని సీపీఎం, సీఐటీయూ అనుబంధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.బుధవారం రోజున దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ప్రధాన రహదారి మీదుగా భారీ ర్యాలీగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తహసిల్దార్ కార్యాలయానికి వచ్చారు. అనంతరం డిటి రామ్మోహన్ కు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల కార్మికుల హక్కులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి

పెద్దవంగర, జూలై 9 (వుదయం ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు స్వరూప, రేణుక, మంజుల డిమాండ్ చేశారు. దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమ్మె లో అంగన్వాడీ, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు. అంబేద్కర్ చౌరస్తాలో భారీ ర్యాలీ నిర్వహించి, మానవహారంగా ఏర్పడి, నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేశంలోని 70 కోట్లకు పైగా ఉన్న కార్మికవర్గానికి ప్రయోజనం చేకూర్చే 44 కార్మిక చట్టాలోని 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులను అటు యాజమాన్యాలకు, ఇటు ప్రభుత్వాలకు కట్టు బానిసలుగా మార్చే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేయడం గర్హనీయమన్నారు. అసంఘ టిత రంగంలోని కార్మికుల సంక్షేమ కోసం ఉద్దేశించిన 1996 వేల్ఫేర్ బోర్డు చట్టాన్ని కూడా మార్పు చేయడం ద్వారా కార్మికులకు అందే సంక్షేమ పథకాలకు కోతలు పెట్టడం శోచనీయమన్నారు. ఇప్పటికే పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో అల్లాడిపోతున్న పేద, మధ్య తరగతి వర్గీయులు, కార్మికుల కుటుంబాలు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల మరింతగా నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగ తీవ్రతను అరికట్టడంలో విఫలమవుతున్న కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకు సిద్ధం కావడం దౌర్భాగ్యమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను కార్మిక సంఘాలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, సహాయకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది సత్తయ్య, ఎల్లమ్మ, యాకమ్మ, ధూమ నాయక్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

జయశంకర్ భూపాలపల్లి జులై 09(వుదయం ప్రతినిధి) కాటారం మండలం లో పలు కుటుంబాలను బుధవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు మండలంలోని పరికి పల్లి గ్రామం లో అనారోగ్యం తో బాధపడుతున్న కుమ్మరి సారయ్య ను పరామర్శించారు అదేక్రమంలో కాటారం గ్రామం లో అనారోగ్యం తో బాధపడుతున్న ముసపురి ఐలయ్య ను కాటారం గ్రామం లో అనారోగ్యం తో బాధపడుతున్న పాడి రాజబాపు ను అంకుషాపూర్ గ్రామం లో సోదరీ మల్లయ్య అనారోగ్యం తో బాధపడుతుండగా వారిని పరామర్శించి అదేక్రమంలో కొత్తపల్లి గ్రామం లో బొగిరి గంగు మల్లక్క మృతి చెందగా వారి కుటుంబ సభ్యులనీ పరామర్శించి బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చి అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు.



# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ.

**-పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.**



పరకాల జులై 9 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల నడికూడా మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు 4,030 మందికి 27 కోట్ల 63 లక్షల 72 వేల 700 రూపాయలు అందజేశామన్నారు. ఇందులో కళ్యాణలక్ష్మి ద్వారా 1950 మందికి 19 కోట్ల 52 లక్షల 26 వేల 200 రూపాయల ఆర్థిక సహాయం, సీఎంఆర్ఎఫ్ ద్వారా 1994 మందికి 6 కోట్ల 39 లక్షల 33 వేల రూపాయలు అందజేశామన్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలి అని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు.గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు. పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిలుస్తుంది అని,అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు.నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, ఏకకాలంలో రైతు రుణమాఫీ, పేద ప్రజలకు ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా, సన్న వడ్లకు రూ 500 బోనస్, ఇందిరమ్మ ఇల్లు, ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అంచలంచలుగా అమలు చేస్తున్నామని తెలిపారు.

# ఘనంగా ఏబీవీపీ 77 వ ఆవిర్భావ దినోత్సవం



జయశంకర్ భూపాలపల్లి జులై 09(వుదయం ప్రతినిధి) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహాదేవపూర్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం జెండా ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా నగర కార్యదర్శి పేట సాయి మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ భారతదేశంలో జాతీయ భావజాలం కలిగిన అతి పెద్ద విద్యార్థిసంఘంగా ఏబీవీపి అని 1948లో స్థాపించబడిందని అన్నారు. అధికారికంగా దీనిని 1949, జూలై 9న నమోదు చేశారని,ప్రపంచములో అతి పెద్ద విద్యార్ది సంస్థగ ఎబివిపి అవతరించిందని తెలిపారు,అదే విధంగా దేశ భక్తి విజ్ఞానం సేవా భావం కలిగి ఉన్న సంస్థ ఏబీవీపీ అవతరించిందని పేర్కొన్నారు,నేటికి కోట్లాది మంది విద్యార్థులను చైతన్య వంతులుగా తీర్చిదిద్దిన శక్తి వంతమైన విద్యార్ది శక్తిగా ఏబీవీపీ అవతరించిందని ప్రతి సమస్యను తనదిగా భావించి పరిష్కారానికి పోరాడే సంస్థే ఎబివిపి, అని అదే విధంగా తెలంగాణ ఉద్యమములో కూడా ఎబివిపి కీలకమైన పాత్ర పోషించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకి కృషి చేసిందని అన్నారు. ఈ కార్యక్రములో విద్యార్థులు ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాలు.



జూలై 09 (వుదయం ప్రతినిధి) తిరుమలాయపాలెం మండలం. ఇందిరా మహిళా శక్తి పథకం విజయవంతంగా ముందుకు సాగడం అభినందనీయమని వివో ఏ వేల్పుల సుశీల పేర్కొన్నారు మహిళా శక్తి సంబరాల్లో భాగంగా బుధవారం మండలంలోని అజ్మీర తండాలో లో వివో ఏ వేల్పుల సుశీల ఆధ్వర్యంలో మహిళ సమైక్య అధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పథకాల ద్వారా లబ్ధి పొంది విజయవంతంగా వ్యాపారం చేస్తున్న సీనియర్ మహిళా సంఘాల వికలాంగుల సభ్యురాలు ను శాలువాతో సన్మానించారు. అనంతరం వేల్పుల సుశీల మాట్లాడుతూ గ్రామ మహిళ సంఘాల సభ్యులు వ్యాపారాలు చేసి ఆర్థికంగా ఎదగడం హర్షనీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం వివిధ పథకాలను ప్రవేశ పెడుతుందని వివరించారు. మహిళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చెయ్యాలనే లక్ష్యంతో వడ్డీ లేని రుణాలను అందిస్తుందన్నారు. గ్రామంలో ప్రతి మహిళ పొదుపు సంఘంలో సభ్యురాలుగా ఉండాలని కోరారు. 2024- 25 ఆర్థిక ప్రగతి నివేదిక భవిష్యత్తు ప్రణాళికను వివరించారు వృద్ధులు బాలిక దివ్యాంగ సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ కలాం అధ్యక్షురాలు బర్మావత్ జ్యోతి కార్యదర్శి అజ్మీర కవిత కోశాధికారి బర్మావత్ నీలిమ మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల జిల్లా అభివృద్ధికి ప్రత్యేక కృషి.

-అన్ని రంగాల్లో ముందు ఉంచుతా...
-పుష్కరాల వరకు ధర్మపురి క్షేత్రాన్ని తీర్చిదిద్దుతాం...
-పేదలకు అండగా నిలుస్తా...
-రైతులకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక దృష్టి సారించండి...
-సాగు తాగునీరు విషయంలో అప్రమత్తంగా ఉండాలి...
-అధికారులు చిత్త శుద్ధితో పని చేయాలి...
-నిధులు తెచ్చే బాధ్యత నాది...
-ప్రభుత్వ పథకాలు పేదలకు అందేలా చూడాలి...
-నిబంధనలు పాటించాలి..
-ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
-జగిత్యాల కలెక్టరేట్లో జిల్లా అభివృద్ధిపై సమీక్ష సమావేశం...
-హాజరైన ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్ సంజయ్ ఎమ్మెల్సీ రమణ





జగిత్యాల జూలై 09 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని అన్ని రంగాల్లో జిల్లాను ముందు ఉంచుతానని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు ఇందుకోసం జిల్లా అధికారులు సహకరించాలని చిత్త శుద్ధితో పని చేయాలని సూచించారు బుధవారం సాయంత్రం జగిత్యాల కలెక్టరేట్లో జిల్లా అభివృద్ధిపై మంత్రి లక్ష్మణ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమీక్షలో ఎమ్మెల్సీ ఎల్ రమణ జగిత్యాల కోరుట్ల ఎమ్మెల్యేలు డాక్టర్ యం సంజయ్ కుమార్ డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పాల్గొన్నారు సాగునీరు తాగునీరు విద్యా వైద్యం వ్యవసాయం పౌర సరఫరాలు ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ రోడ్లు భవనాల శాఖ ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి తోపాటు వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 2027 సంవత్సరంలో ధర్మపురి క్షేత్రంలో గోదావరి పుష్కరాలు జరగనున్నాయని వీటిని అద్భుతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు పుష్కరాల్లో భాగంగా ఇప్పటి నుంచే ధర్మపురి క్షేత్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు ధర్మపురిని ఏ విధంగా అభివృద్ధి చేయాలనే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రుల సహకారంతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు జగిత్యాల జిల్లాలో అధిక శాతం మంది వ్యవసాయ రంగంపైనే జీవిస్తున్నారని రైతులకు సాగునీరు విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు అదే విధంగా తాగునీటి విషయంలోనూ ప్రజలు ఇబ్బందులు పడకుండా జాగ్రత్త పడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు వ్యవసాయ సీజన్ కాబట్టి గ్రామాల్లో యూరియా కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు జగిత్యాల జిల్లాను అన్ని రంగాల్లో ముందు ఉంచుతానని అధికారులు సహకరించాలని పేర్కొన్నారు అధికారులు బాధ్యతయుతంగా విధులు నిర్వర్తిస్తూ పేదలకు అండగా నిలవాలని అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సూచించారు అభివృద్ధి విషయంలో ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో మాట్లాడి నిధులు తెచ్చే బాధ్యత తాను తీసుకుంటానని పేర్కొన్నారు ప్రభుత్వ పరంగా జిల్లా అభివృద్ధికి ఏ విధంగా మేలు జరుగుతుందని అంశంలో తను ఎల్లప్పుడూ ముందుంటానని ఆ విధంగా ఆలోచించి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చేస్తానని పేర్కొన్నారు గతంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్గా పని చేసిన అనుభవం ఉన్న నేపథ్యంలో తన శాఖకు వన్నెతెచ్చే విధంగా పని చేస్తానని తెలిపారు జిల్లాలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని చెప్పారు జగిత్యాల లో నూతన డిగ్రీ కాలేజ్ స్టడీ సర్కిల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు జిల్లాలో ప్రభుత్వ పథకాలు 100కు 100శాతం అమలు చేయడంలో అధికారులు బాధ్యతయుతంగా పని చేయాలని ఆదేశించారు ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా నిబంధనల మేరకు పని చేయాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న ఆలయాల నిర్మాణ పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు అత్యంత పవిత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో తాగునీటి సమస్య పరిష్కారానికి మంత్రి చర్యలు తీసుకోవాలని కోరారు జిల్లాలో వైద్య పరంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మెడికల్ కాలేజీలో అన్ని సౌకర్యాలు కల్పించాలని సిబ్బంది భర్తీకి చర్యలు తీసుకోవాలని సూచించారు అధికారులు అభివృద్ధి విషయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు అనంతరం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ గతంలో పెండింగ్లో ఉన్న మన ఊరు మనబడి కార్యక్రమానికి సంబంధించిన నిధులు మంజూరు చేయించాలని మంత్రిని కోరారు వర్షాకాలం నేపథ్యంలో మున్సిపల్ అధికారులు పట్టణాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అదే విధంగా వరద డ్యామేజ్ పనులను సత్వరమే పూర్తి చేయాలని పేర్కొన్నారు పెండింగ్లో ఉన్న ఆలయ నిర్మాణ పనులను అధికారులు సత్వరమే చేపట్టాలని విజ్ఞప్తి చేశారు దేవదాయ శాఖ అధికారులు బాధ్యతయుతంగా పని చేయాలని సూచించారు అనంతరం ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ జగిత్యాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మరిన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని పిచ్చి మొక్కలు తొలగించాలని పేర్కొన్నారు జిల్లా అభివృద్ధిలో భాగంగా జగిత్యాలలో కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టాలని కోరారు జగిత్యాల కళాశాల ఏర్పాటు అయి 60 ఏళ్లు నిండిన నేపథ్యంలో వజ్రోత్సవాలు నిర్వహించాలనీ ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించాలని సూచించారు కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తద్వారా టెంపుల్ టూరిజం బాగా డెవలప్ అవుతుందని పేర్కొన్నారు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ సూచించిన అంశాలను తప్పకుండా పరిశీలించి అమలుకు చర్యలు తీసుకుంటామని మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు జిల్లాలో రైతులకు ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఏ సమస్య వచ్చినా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత ఆర్డిఓ మధుసూదన్ జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు

# హక్కుల సాధనకు జర్నలిస్టుల ఐక్య పోరాటాలు

-వర్కింగ్ జర్నలిస్టు చట్టాలను కొనసాగించాలి
-మీడియా రంగంలో  పెట్టుబడిదారుల ప్రవేశం ప్రమాదకరం
-జర్నలిస్టులకు వేజ్ బోర్డు అమలు చేయాలి
-టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్



హైదరాబాద్జూలై 09 (వుదయం ప్రతినిధి) హక్కుల సాధన కోసం జర్నలిస్టులు ఐక్య ఉద్యమాలకు సిద్ధమవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలతో పాటు రెండు వర్కింగ్ జర్నలిస్టుల చట్టాలను తొలగించేందుకు తీసుకుంటున్న చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్మిక చట్టాల రద్దుకు నిరసనగా కార్మిక సంఘాలు చేపట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంఘీభావంగా బుధవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్),హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్ యూజే) సంయుక్త ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద జర్నలిస్టుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం హెచ్ యుజే అధ్యక్షుడు బి.అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని అన్నారు. ఎన్నో ఏండ్లుగా వర్కింగ్ జర్నలిస్ట్ చట్టం అమల్లో ఉందనీ, దానిని రద్దు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ ఆలోచనను విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా మీడియా సంస్థల్లో జర్నలిస్టులకు వేజ్ బోర్డు అమలు చేయాలని కోరారు.జర్నలిస్టుల పట్ల వివక్ష చూపటం మంచిది కాదని మామిడి సోమయ్య అన్నారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ,మీడియా రంగంలో కార్పొరేట్ సంస్థలు ప్రవేశించి తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని, జర్నలిస్టుల హక్కులు హరించి వేస్తున్నారని అన్నారు. జర్నలిస్టులకు కనీస వేతనాలు కూడా అమలు కావడం లేదని, యాజమాన్యాలు వెట్టిచాకిరికి గురిచేస్తున్నాయని అన్నారు. ప్రజా సమస్యలపై అధ్యయనం, హక్కుల సాధన దిశగా  జర్నలిస్టులు ముందుకుపోవాలని ఆయన పిలుపునిచ్చారు. హెచ్ యుజే అధ్యక్షులు అరుణ్ కుమార్ మాట్లాడుతూ, వర్కింగ్ జర్నలిస్టు చట్టం రద్దు ఆలోచనను విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ ఉపాధ్యక్షులు పి. ఆనందం, బి రాజశేఖర్, కార్యదర్శులు ఇ.చంద్ర శేఖర్, సలీమా, గండ్ర నవీన్, హెచ్ యుజే కార్యదర్శి జగదీశ్వర్, నాయకులు నాగవాణి, మధుకర్,యార్వ. నరేష్, విజయ, మాధవ రెడ్డి, కాలేబ్, వీరేశ్,వెంకట స్వామీ, సీనియర్ జర్నలిస్టులు రత్నాకర్ సురేష్,భాస్కర్, శశికళ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.  జర్నలిస్టు సంఘాలకు కార్మిక సంఘాల ధన్యవాదాలు కార్మికుల సార్వత్రిక సమ్మెకు సంఘీభావం తెలిపిన టిడబ్ల్యూజేఎఫ్,హెచ్ యుజే జర్నలిస్టు సంఘాలకు పలు కార్మిక సంఘాలు ధన్యవాదాలు తెలిపాయి.సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నర్సింహ్మా, ఎంఎస్ నాయకులు రెబ్బ రామారావు లతో పాటు పలు కార్మిక సంఘాల నాయకులు జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. కార్మిక చట్టాలతో పాటు వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాలను సైతం కేంద్రం రద్దు చేస్తోందనీ, దీనిని సంఘటితంగా ఎదుర్కోవాలని కార్మిక నేతలు అన్నారు.

# డిజెఎఫ్ పదవుల నియామకాలు: పిల్లి రాజమౌళికి జాతీయ కార్యదర్శిగా బాధ్యత



పెద్దపల్లిజిల్లా: జూలై, 9 (వుదయం) ప్రతినిధి: డిజెఎఫ్ (డెమోక్రటిక్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్) జాతీయ స్థాయి పదవులకు తాజా నియామకాలు చేపట్టారు. పెద్దపల్లి పట్టణంలోని నందన గార్డెన్ లో జరిగిన సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి అధ్యక్షతన ఈ నియామకాలు ఖరారయ్యాయి. ఈ సందర్భంగా తెలంగాణకు చెందిన ప్రముఖ జర్నలిస్ట్ పిల్లి రాజమౌళిని జాతీయ కార్యదర్శిగా నియమించారు. అలాగే, రాష్ట్ర అధ్యక్షుడిగా రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సురుపాక రాజు, ఉపాధ్యక్షులుగా రహిమాన్ ఆలీ, రాష్ట్ర కార్యదర్శిగా కనుకుంట్ల రమేష్, మహిళా విభాగానికి సాగంటి మంజులను ఎంపిక చేశారు. ఈ సమావేశంలో డిజెఎఫ్ కార్యకలాపాలు, సంస్థ లక్ష్యాలపై చర్చించగా, కొత్త నేతలతో పాటు సంస్థను గ్రామీణ స్థాయిలో బలోపేతం చేయాలని నిర్ణయించారు. నూతనంగా పదవులు చేపట్టిన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# మంత్రివర్యుల పర్యటన విజయవంతం చేయండి

-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కల్వకుర్తి జులై 9 (వు దయం ప్రతినిధి) ఈనెల 11న కల్వకుర్తి నియోజకవర్గం లోని మాడుగుల, వెల్దండ, కల్వకుర్తి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ మల్లు రవి రానున్నట్లు ఈ కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు బుధవారం పట్టణంలోని క్యాంప్ ఆఫీస్ లో ఆయా మండలాలకు చెందిన నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి, రాష్ట్ర నాయకులు రాష్ట్ర నాయకులు బాలాజీ సింగ్ లు మాట్లాడుతూ కే ఎల్ ఐ కాలువ ద్వారా సాగునీరు నాగిళ్ల  వరకు రైతులకు తప్పనిసరిగా వస్తాయని ఇలాంటి అపోహలు చందరాదని పేర్కొన్నారు అభివృద్ధికి అడ్డుకాలు వేస్తున్న గత గత పాలకులను నమ్మరాదని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, భూపతి రెడ్డి, విజయ కుమార్ రెడ్డి, సంజీవ యాదవ్, మోతిలాల్ నాయక్, పర్వత్ రెడ్డి, మట్ట వెంకటయ్య గౌడ్, అలీ, హరి కిషన్ నాయక్, నారాయణ, తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# ఉద్యాన, వాణిజ్య పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలి

## కమిషనర్ ఆఫ్ హార్టికల్చర్, జిల్లా ప్రత్యేక అధికారి అజ్మీర ప్రేమ్ సింగ్





మంచిర్యాల జిల్లా  జూలై 09వుదయం ప్రతినిధి):  జిల్లాలో ఉద్యాన, వాణిజ్య పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని కమిషనర్ ఆఫ్ హార్టికల్చర్, జిల్లా ప్రత్యేక అధికారి అజ్మీర ప్రేమ్ సింగ్ అన్నారు. బుధవారం జిల్లా ఉ ద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి కె. అనిత, ఇతర అధికారులతో కలిసి జిల్లాలోని చెన్నూర్ మండలం ఎల్లక్కపేట గ్రామంలోని టస్సార్ ఫామ్,, బేసిక్ సీడ్ మల్టిప్లికేషన్ అండ్ ట్రైనింగ్ సెంటర్, చెన్నూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆయిల్ ఫామ్ గెలల సేకరణ కేంద్రం, భీమారం మండల కేంద్రంలోని మ్యాట్రిక్స్ ఆయిల్ ఫాం నర్సరీ లను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆఫ్ హార్టికల్చర్ మాట్లాడుతూ ఉద్యాన, వాణిజ్య పంటలను సాగు చేసేలా, సాగు విధివిధానాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం రైతుల కొరకు అందించే పథకాలను రైతులు పూర్తి స్థాయిలో వినియోగించుకునే విధంగా వివరాలు తెలియచేయాలని, నాణ్యత గల ఆయిల్ ఫామ్ మొక్కలను రైతులకు అందించాలని తెలిపారు. ఆయిల్ ఫామ్ పంట సాగు రైతులకు ఎంతో లాభదాయకమని, జిల్లాలో సాగు విస్తీర్ణాన్ని పెంపొందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామంలో సోమిశెట్టి రామయ్య అనే రైతు తనకు ఉన్న భూమిలో మల్చింగ్ పద్ధతిలో సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్, సొరకాయ, టమాటో ఇతర కూరగాయల రకాల సాగు, ఆయిల్ ఫామ్ సాగును పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు తాను సాగు చేస్తున్న పంటల వివరాలు అధికారులకు తెలియజేశారు. కూరగాయల సాగుకు 50 శాతం రాయితీ, శాశ్వత పందిరి, మల్చింగ్ సాగుకు 50 శాతం రాయితీ, బిందు సేద్యం పరికరాలపై 90 రాయితీ లభించిందని, తన పంట సాగుకు ఎంతో ఉ పయోగపడిందని తెలిపారు.

అనంతరం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆఫ్ హార్టికల్చర్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఉ ద్యాన, వాణిజ్య పంటల సాగు విస్తీర్ణాన్ని పెంపొందించాలని తెలిపారు. ఉద్యాన శాఖ పథకాల లక్ష్యాలను పూర్తిగా సాధించాలని, పంట సాగులో రైతులకు అవసరమైన మెలకువలను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో పట్టు పరిశ్రమ అధికారి పార్వతి, అధికారులు రావుల తిరుపతి, అరుణ్, సహజ, కళ్యాణి, అర్చన, శాస్త్రవేత్త కిరణ్ కుమార్, మ్యాట్రిక్స్ సంస్థ ప్రతినిధి, బిందు సేద్యం కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ పాత్ర ధారణలో పీసపాటికి రారెవరూ సాటి

పీసపాటి నరసింహమూర్తి (1920 జూలై 10 – 2007 సెప్టెంబర్ 28) పేరుపొందిన రంగస్థల నటులు. తెలుగు నాటక రంగంలో శ్రీకృష్ణ పాత్రదారిగా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని కల్పించుకున్న గొప్ప నటుడు. పద్యగానంలో తనకంటూ ఒక ఒరవడిని సృష్టించుకున్న నటులు. పీసపాటి నరసింహమూర్తి, విజయనగరం జిల్లా బలిజిపేట మండలం, వంతరాం గ్రామంలో 1920, జూలై 10న జన్మించారు. ప్రారంభంలో ఆకాశవాణిలో పనిచేశారు. 1938లో రంగూన్‌రౌడీ నాటకంలో కృష్ణమూర్తి పాత్ర ద్వారా పీసపాటి నాటకరంగం లోకి అడుగు పెట్టారు. 1946లో పాండవోద్యోగ విజయాలు నాటకంలో మొదటి సారిగా శ్రీకృష్ణుడి పాత్ర ధరించారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆయనకు రెండు పర్యాయాలు సంగీత నాటక అకాడమీలో సభ్యత్వం ఇచ్చి గౌరవించింది. ఆంధ్ర విశ్వ విద్యాలయం 1993లో ఆయనను కళాప్రపూర్ణ ఇచ్చి సత్కరించింది. దాదాపు ఏడు దశాబ్దాల పాటు వేలాది ప్రదర్శనలు ఇచ్చిన పీసపాటి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. తిరుపతి వేంకట కవులు, కవిసామ్రాట్ విశ్వనాథ సత్య నారాయణ వంటివారు ఎంతగానో అభినందించారు. ఎన్.టి.రామారావు పీసపాటి శ్రీకృష్ణ  పాత్ర నటనను చూసి మెచ్చుకున్నారు. పాండవోద్యోగ విజయాలతో పాటు గౌతమ బుద్ధ, లవకుశ, తారా శశాంకం, చింతామణి లాంటి నాటకాలు అనేకం వేసినా, పీసపాటికి ఎనలేని కీర్తి కృష్ణుని పాత్ర వల్లే వచ్చింది. అత్యుత్తమ కృష్ణునిగా ఉద్యోగ విజయాల నాటక రచయితల్లో ఒకరైన చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి నుంచి అవార్డు అందుకోవడం, టంగుటూరి ప్రకాశం నటరాజు విగ్రహాన్ని బహుమతిగా ఇవ్వటం, బిలాస్‌పూర్లో తెలుగురాని ఒక బెంగాలీ జంట నాటకం చూసి, గ్రీన్ రూమ్‌లో ఇతనిని తనివితీరా ముద్దాడడం తన జీవితంలో మరపురాని సంఘటనలుగా పీసపాటి పేర్కొన్నారు. పద్య గానంలో పీసపాటి అనేక మార్పులు తీసుకు వచ్చారు. తెలుగు పౌరాణికాల్లో పద్యాలను సుదీర్ఘమైన రాగాలతో పాడడం అలవాటుగా  ఉండేది.

ఒక నిముషం పద్యానికి ఐదేసి నిముషాల రాగం తియ్యడం ఆనవాయితీగా ఉండేది. పీసపాటి ఆ పద్ధతిని విడనాడి, అనవసరమైన సాగతీతలను విసర్జించి, సాహిత్యానికి ఎక్కువ విలువ కల్పిస్తూ పద్యం పాడి ప్రజలను అలరించారు. పీసపాటి కృష్ణుడి వేష ధారణలో కూడా మార్పులు తీసుకు వచ్చారు. దేహానికి అంటిపెట్టుకుని ఉండే నీలపు రంగు చొక్కా ధరించి నిజంగా నీలపు కృష్ణుడేననే భ్రమ కల్పించారు. పీసపాటి 1987–1993 కాలంలో బొబ్బిలి మండలం, రాముడువలస గ్రామానికి సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1995లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి ఆయనకు నాటక రంగంలో విశిష్ట పురస్కారం లభించింది. పీసపాటి నరసింహా మూర్తి 2007, సెప్టెంబర్ 28న మరణించారు.